# గెజిటెడ్ ప్రధానోపాధ్యాలకు సన్మానం



**తిరుమలగిరి, సెప్టెంబర్19(మనం న్యూస్):** మండలంలోని వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె. అశోక్‌రెడ్డిని మంగళవారం ఆపాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేపట్టిన అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలను ఎన్ రోల్మెంట్ పెంపు కోసం విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపు కోసం కృషి చేస్తానని చెప్పారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు జి. శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు దస్తగిరి, మల్లయ్య, రామాంజనేయులు, సంతోష్, నగేష్, ఉపేందర్, సంతోష్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య, సహ ఉపాధ్యాయులు పి. ఎల్లమ్మ, యాకూబ్, బక్కయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం । 20 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 7


# కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటిలను రాష్ట్రంలో తప్పకుండా అమలు చేసి తీరుతుంది



**పెన్‌పహాడ్, సెప్టెంబర్19(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే అమలు చేసి చూపిస్తుందని మాజీ మంత్రి సి.డబ్ల్యూసి నెంబర్ రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము సురేష్‌రావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైరు. ఆనంతరం మాట్లాడుతూ విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కార్డుల రూపంలో పెన్‌పహాడ్ గడపగడపకు తిరిగి ప్రజలకు వివరిస్తు పంపిణి చేశారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది పేదల ప్రభుత్వం అన్నారు. 6గ్యారెంటీ హామీలను ప్రజల్లోకి విస్కృతంగా తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ ప్రగతి కోసం ప్రజల భవిత కోసం కాంగ్రెస్ ఇచ్చే హామీలతో కూడిన అభయ హస్తం గ్యారెంటీ కార్డును ప్రతి ఒక్క కార్యకర్తల ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి.సి.సి జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, కొప్పుల వేణారెడ్డి, పీసీసీ ఇంఛార్జి భానుప్రకాష్‌రెడ్డి, కేషవయ్య, సైదిరెడ్డి, నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, ఎంపీటీసీ కొండేటి పవన్, భారత్, భూక్య శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ వీడియో కాన్ఫరెన్స్




**సూర్యాపేట, సెప్టెంబర్19(మనం న్యూస్):**

రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ ఐపీఎస్ కమీషనరేట్స్, జిల్లాల పోలీస్ అధికారులతో నెలవారి సమీక్షా సమావేశాన్ని వీడియో కాన్నిరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. కేసుల నమోదు కేసుల దర్యాప్తు పెండింగ్ కేసులు ,సైబర్ నేరాలు ఎన్నికల సన్నహం నేషనల్ లోక అధాలత్ నిర్వహణ కమ్యూనిటి కార్యక్రమాలు పోలీసు పని విభాగాల నిర్వహణ మొదలగు అంశాల గురించి డీజీపీ సమీక్షించడం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావులు హాజరై మాట్లాడుతూ పని విభాగాల అమలు, కేసులు దర్యాప్తు శిక్షణలు కోర్టు మానిటరింగ్, రోడ్ సేఫ్టీ, కేసులు త్వరితగతిన చేదించడం మొదలకు అంశాల గురించి వివరిఃచారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న రాష్ట్ర పోలీస్ శాఖలో నిర్వహిస్తున్న పోలీస్ ఫంక్షనల్ వర్టికల్స్ (పోలీస్ పని విభాగాలు) నందు ప్రతి నెలా ప్రతిభను కొనసాగిస్తూ 9 విభాగాల్లో రాష్ట్రంలో జిల్లా గ్రీన్ జోన్‌లో కొనసాగతుందిని డీజీపీ అభినందించారు. ముందస్తు ప్రణాళికతో పని చేస్తు ముందుకు వెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీజీపీ ప్రకాష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలోన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, సీఐలు, ఎస్‌లు సిబ్బంది ఉన్నారు.

# రేషన్ కార్డులున్నవారు అలర్ట్..

# కేవైసీ పూర్తి చేయకపోతే రేషన్ కట్

-ఈ కేవైసీ అప్డేట్ చేయకుంటే సరుకులు బంద్

-రేషన్ వినియోగదారులకు ఈ కేవై సీ తప్పనిసరి

2 లో



# జానయ్య అక్రమించిన నా స్థలాన్ని నాకు ఇప్పించండి

...అయ్యా...........మంత్రి గారు జానయ్య మనుష్యులతో మాకు ప్రాణహాని ఉంది

...సూర్యాపేటలో విలేఖరుల ముందు బోరున విలపించిన భూ బాధితుడు



**సూర్యాపేట, సెప్టెంబర్19(మనం న్యూస్):** డిసిఎంస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఛైర్మన్ వట్టె జానయ్యయాదవ్ భూ కబ్జాలు రోజుకొకటి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. గత నెల రోజులుగా ఆయన చేసిన భూ అక్రమణలతో సూర్యాపేట అట్టుడికి పోతుంది. సూర్యాపేట పరిసర ప్రాంతాలతో పాటు ఖమ్మం, కోదాడ, మహాబ్‌నగర్, జనగాం, మహబూబాబాద్, దంతాలపలి, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి ఆయన బాధితులు పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు పెట్టిన విషయాన్ని తెలుసుకొని ఒక్కొక్కరు బయటకు వచ్చి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. తాజాగా సోమవారం మరో బాధితుడు ఎంఏ అజీజ్ జానయ్య ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని విలేకరుల ముందు వాపోయారు. జానయ్యయాదవ్ తన స్థలాన్ని అక్రమంగా లాక్కున్నాడని తన భూమిని నా స్థలాన్ని నాకు ఇప్పించి నాయ్యం చేయాలని మంత్రితో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీలను కోరారు. జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ రోడ్ నెంబర్ 7లో 500 గజాల స్థలాన్ని 2016లో వట్టె జానయ్యయాదవ్ సోదరుడు వట్టే కృష్ణ వద్ద ఆయన కొనుగోలు చేసినట్లు చెప్పారు. అట్టి డాక్యుమెంట నెంబర్ 9322/2016తో రికార్డు కూడా నమోదు అయినట్లు వెల్లడించారు. ఇందులో తనకు తెలియకుండా జానయ్య తన స్థలంలో 200 గజాలు స్థలాన్ని అక్రమణ చేసి చుట్టూ ప్రహరీగోడ కూడా నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఇదేంటని అడిగితే నువ్వు దిక్కున్న చోట చెప్పుకోమని అడ్డు తగిలితే తాము చంపడానికైనా వె న కా డ బో వ ు ని బెదిరించినట్లు తెలిపారు. నాటి నుండి తాను ఆస్థలం వైపు వెళ్లలంటేనే భయం వేసిందన్నారు. ప్రస్తుతం అట్టి స్థలంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడుడు, న్యాయవాది మాంద్ర మల్లయ్య కుటుంబాన్ని జానయ్య నివాసం ఉంచినట్లు తెలిపారు. మల్లయ్యను నాస్థలం నాకు ఇవ్వాలని కోరితే జానయ్య త్వరలో బయటకు వస్తారని రాగానే మీఅంతు చూస్తామని పలుమార్లు చెదిరింపులకు గురి చేసినట్లు పేర్కొన్నారు. అస్యభ్య పదజాలతో దూషించారని తెలిపారు. అక్రమార్కులకు వణుకు పుట్టించాల్సిన ప్రముఖ న్యాయవాదులు కుంట్ల దర్మార్జున్, బాణాల విజయ్‌కుమార్, కంబాళ్లపల్లి శ్రీనివాస్‌లు వారికి వత్తాసు పలకడం విడ్డూరంగాఉందన్నారు. వీరితో పాటు నేనే ఓ విలేఖరిని చెప్పుకుంటున్న అమృనాయక్ అనే అతను మా స్థలానికి వచ్చినప్పుడల్లా ఫోటోలు, వీడియోలు తీసి జానయ్యకు పంపిస్తానంటూ బెదిరింపులకు గురి చేసేవాడని బోరును విలపించారు.

# రేషన్ కార్డులున్నవారు అలర్ట్.....కేవైసీ పూర్తి చేయకపోతే రేషన్ కట్

**-ఈ కేవైసీ అప్డేట్ చేయకుంటే సరుకులు బంద్ -**
**-రేషన్ వినియోగదారులకు ఈ కేవై సీ తప్పనిసరి**

**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 17, (మనం న్యూస్ ):** బోగస్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.తెలంగాణ సర్కార్ రేషన్ కార్డులకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకు కేవైసీ ని పూర్తి చేసేందుకు సిద్ధమైంది.బోగస్ రేషన్ కార్డుల ఏరివేతతో భాగంగా , రేషన్ సరకుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తెలిపినది . రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. కార్డులో పేర్లు ఉన్న లబ్ధిదారులకే బియ్యం అందేలా చర్యలు తీసుకుంటున్నది . అందులో భాగంగానే రేషన్‌కార్డుల వెరిఫికేషన్‌ను ప్రారంభించారు. కుటుంబ యజమానితో పాటు కార్డులో పేరు ఉన్న ప్రతి లబ్ధిదారుడు తమ ప్రాంతంలోని ప్రభుత్వ రేషన్ దుకాణానికి వెళ్లి 'ఈ పాస్ యంత్ర' ద్వారా వారి %ఖ్‌జ%ని నవీకరించుకోవాలి. రేషన్ కార్డులో ఉండే కుటుంబసభ్యులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే జిల్లాల కలెక్టర్లు, అధికారులకు తెలంగాణ ఫౌర సరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. కేవైసీ అప్‌డేషన్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు.ప్రస్తుతం రేషన్ కార్డులున్నవారు కుటుంబంలో ఎవరు వెళ్లినా వేలి ముద్ర వేసి రేషన్ తీసుకోనేల వేసులుబాటు ఉన్నది . కార్డులో ఎంత మంది పేర్లు ఉంటే అందిరికీ సరుకులు ఇస్తున్నారు. అయితే కొంత మంది చనిపోయినా సరే వారి కుటుంబ సభ్యులు రేషన్ కార్డు నుంచి పేరు తొలగించబడ లేదు. అలాగే పెళ్లిళ్లు అయి వేరే ఊరికి వెళ్లే మహిళలు, లేదా పెళ్లైన తర్వాత కుటుంబం నుంచి వేరుపడిన పురుషుల పేర్లు కూడా ఒకే రేషన్ కార్డుల్లో అలాగే ఉంటున్నాయి. ఇంట్లో ఒక్కరు వెళ్లి వీరి పేరు మీద కూడా రేషన్ తీసుకుంటున్నారు.దీంతో రేషన్ కార్డుదారులు ప్రతి ఒక్కరు వివరాలు ఆన్ లైన్లో పొందుపరిచి పారదర్శంకంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకే రేషన్ కార్డులో పేరున్న కుటుంబసభ్యుల్లోని ప్రతి ఒక్కరు రేషన్ దుకాణానికి వెళ్లి వేలి ముద్రలు వెసి కేవైసీ (నో యువర్ కస్టమర్) ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపడుతోంది. రేషన్ కార్డు దారులను ఆధార్ వివరాలతో పోల్చి చూసి అసలైన లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారో ఇకపై గుర్తించనుంది. వీరందరి వివరాలను ఆన్ లైన్లో పొందుపర్చనుంది.

లిఈకేవైసీని అప్ డేట్ ఎలా చేసుకోవాలి....లి

కుటుంబ యజమానితో పాటు రేషన్ కార్డులో పేరున్న కుటుంబసభ్యులు అందరూ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి వేలి ముద్రలు ఇవ్వాల్సి ఉంటుంది. రేషన్ డీలర్లు ఈ పాస్ మిషన్లో ఈ వేలి ముద్రలు తీసుకుంటారు. వేలి ముద్ర వేసినప్పుడు వారి వారి ఆధార్ కార్డు నంబర్ తో పాటు రేషన్ కార్డు నంబర్ డిస్ ప్లే అవుతుంది. ఆ తర్వాత గ్రీన్ లైట్ వచ్చి కేవైసీ ప్రక్రియ పూర్తవుతుంది. ఒకవేళ అపుడు రెడ్ లైట్ వస్తే ఆధార్ నంబర్ తో రేషన్ కార్డు నంబర్ మ్యాచ్ కావడం లేదని కేవైసీ రిజెక్ట్ అవుతుంది. ఇలాంటి సందర్భాల్లో రేషన్ కార్డు నుంచి వీరి పేరును తొలిగిస్తారు. రేషన్ సరుకులు ఒక యూనిట్ (ఒకరికి) కట్ చేస్తారు.



ఈకేవైసీ కోసం కుటుంబసభ్యులందరూ ఒకేసారి రేషన్ దుకాణానికి వెళ్లి వేలి ముద్రలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకరు లేదా ఇద్దరు వెళ్లకపోయినా వారు కుంటుంబం నుంచి విడిపోయినట్లు భావించి రేషన్ కార్డు నుంచి వాళ్ల పేర్లను తొలగిస్తారు. తెలంగాణరాష్టం ఏర్పాటైనప్పటి నుంచి తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో ఈకేవైసీ పూర్తి చేసిన తర్వాత అసలైన లబ్ధిదారులను గుర్తించి, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే రేషన్ కార్డులో పేర్ల తొలగింపు, కొత్త పేర్లను యాడ్ చేయడం వంటివి చేయనుంది. చనిపోయిన, అనర్హులను తొలగిస్తే బియ్యం, సరుకుల కోటా తగ్గుతుందని సర్కార్ ఒక విధంగా భావిస్తోంది.కావున
రేషన్ కార్డు లో నమోదైయున్న ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడు వారి యొక్క ఆధార్ కార్డుకు రేషన్ కార్డులో ఉన్న తమ పేరును అనుసంధానం కావడానికి ( ధ్రువీకరణ ) ఈ కే వై సీ తప్పనిసరిగా చేయించుకోవాలి.మీ దగ్గర లో ఉన్న రేషన్ షాపుకువెళ్లి మీ వెలిముద్ర లేదా ఐరిష్ తో మీ ఆదార్ కార్డును అనుసంధానం చేసుకోకపోతే మీ పేరు పైన వచ్చే బియ్యం నిలిచిపోయే అవకాశాలు ఉంటాయి.కావున వీలైనంత త్వరగా ప్రతి ఒక్కరు ఈకే వై సీ చేయించుకోవాలి.

**రేషన్ వినియోగదారులో ఉండే కొన్ని సందేహాలు/దానికి నివృత్తి**

**మా ఇంట్లో 5 మందిమి ఉన్నాము కార్డులో ఉన్న ఎవరమైన ఒకరము వచ్చి వేలి ముద్ర వేస్తే సరిపోతుందా......**
కాదు కార్డులో నమోదైయున్న ప్రతి కుటుంబసభ్యుడు కచ్చితంగా రేషన్ షాపుకు వచ్చి వేలిముద్ర లేదా ఐరిష్ ఇవ్వాల్సి ఉంటుంది

**లి మా కార్డులో పేర్లు ఉన్న. అయిదు మందిలో ప్రస్తుతం ఇద్దరమే ఉన్నాము ,మిగతా ఇద్దరు ఇతర ప్రాంత పట్టణాలకు వెళ్లినారు ,మరి వారు వేలి ముద్ర వేయకపోతే బియ్యం ఆగిపోతాయా?....**
అలాంటిదేమి లేదు ,తెలంగాణ రాష్ట్రంలో మీకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపుకైనా వెళ్లి మీ కార్డు నంబర్ చూయించి అందులోని మీ పేరును తెలిపి వెలిముద్ర ఇచ్చి ఈ కే వై సీ పూర్తి చేసుకోవచ్చు.అయితె మీ పేరు నమోదైన షాపులో చేయించుకోవడం ఉత్తమం , ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారు, వారు వచ్చినప్పుడు వెలిముద్ర ఇచ్చి చేయించుకోవచ్చును.

**మా ఇంట్లో ఇంకా నలుగురు పిల్లల యొక్క పేర్లు,, కొడుకులు /కూతుర్లు పేర్లు రేషన్ కార్డులో లేవు మరి వారి పరిస్థితి ఏంటి?......**
ఇట్టి అందరివి పూర్తి స్థాయిలో అయిపోయిన తరువాత అట్టి వాటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. కావున రేషన్ కార్డులో పేరు లేని వారిని రేషన్ షాపుకు తీసుకురావాల్సిన అవసరం లేదు..

**మా కోడలు పేరు వారి పుట్టింటి ఊరిలో ఉంది ,ఇక్కడ చేయించుకోవచ్చా?**
వారి పుట్టింటి ఊరిలో వీరి పేరు రేషన్ కార్డులో నమోదై ఉంటే అక్కడి కార్డు నంబర్ వ్రాసుకొని వచ్చి ఇక్కడకూడా లి%వఎఎష%లి చేయించుకోవచ్చు ఒకవేళ వీరి పేరు కార్డులో తొలగించికొని ఉంటే అక్కడ గాని, ఇక్కడగాని, చేయించుకోవడానికి రాదు

**ఇట్టి చేయించుకోవాడానికి రేషన్ షాపులో డబ్బులేమైన చెల్లించాలా...?**
అలాంటిదేమి ఉండదు.ఇట్టి పనిని రేషన్ డీలర్లు పూర్తిగా ఉచితంగా నే చేస్తారు.

**రేషన్ షాపుకు కుటుంబసభ్యులు అందరు ఒకేసారి వచ్చి చేయించుకోవాలా...**
అందుబాటులో ఎవరు ఉంటే వారు చేసుకోవచ్చు,కాకపోతే షాపుకు వచ్చే ప్రతి ఒక్కరు తమ రేషన్ కార్డు లేదా కార్డు తీసుకరావలసి ఉంటుంది లేదా కార్డు నంబర్ వ్రాసుకొని రావాలి..

**మా ఇంట్లో కొందరివి వేలిముద్రలు కానీ కనుపాప కాని స్కాన్ కావడం లేదు వారి పరిస్థితి ఏమిటి...?**
మీదగ్గర లో ఉన్న ఆధార్ సెంటర్ కు వెళ్లి వేలి ముద్ర /కనుపాప ఇచ్చి మీ ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకున్న తరువాత రేషన్ షాపుకు వచ్చి చేయించుకోవాలి,అక్కడ కూడా ఆదార్ నంబర్ కు అనుసంధానం కాకపోతే అట్టి వాటిపై ప్రభుత్వం ఏదైనా మార్గదర్శకాలు ఇవ్వవచ్చు ,వేచిచూడాల్సి ఉంటుంది.

అడవిదేవులపల్లి మండల కేంద్రం లో ఈ కే వై సీ చేపించుకుంటున్న రేషన్ వినియోగదారులు

నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రం లో ఉన్న రేషన్ షాపు నెంబర్ -3 లో రేషన్ డీలర్ కృష్ణవేణి రేషన్ వినియోగదారులకు ఈ కే వై సీ ని ప్రారంభించినారు.ఆమె ఈ పక్రియను వేగవంతం చేసినారు.రేషన్ దారుల వద్ద ఈ పాస్ మిషన్ తో వేలి ముద్రలు సేకరించి ఈ కే వై సి ని చేపిస్తున్నారు. రేషన్ వినియోగిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటున్నారు.

**మండలంలో రేషన్ కార్డు దారులు త్వరగా ఈ కే వై సీ ని చేయించుకొండి -**
**-తహసీల్దార్ సురేష్ కుమార్ -**



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తమతమ ప్రాంతలలో ఉన్న రేషన్ షాపులలో ఈ కే వై సీ ని తప్పనిసరిగా చెయించుకోవాలనే నిబంధనను తెలంగాణ సర్కార్ ఆదేశించిన నేపత్యం లో మండలపరిధిలో ఉన్న ప్రతి ఒక్క రేషన్ వినియోగదారులు తప్పక పాటించి ఈకే వై సీ చేయిచుకోవాలని అడవిదేవులపల్లి మండల తహసీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. మండలం లో ఉన్న ప్రతి రేషన్ షాపు డీలర్లు త్వరగా ఈ కేవై సీ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈకేవై సీ పై ఏమైనా సందేశాలు ఉంటే మండల తహసీల్దార్ కార్యాలయం లో గాని తమ ప్రాంత డీలర్ లను స%శీ%ప్రదించి తమ సందేశాలను నిస్పత్తి చేసుకోవచ్చు అన్నారు

## జై బోలో... గణేష్ మహారాజ్‌కీ .....

**- వాడవాడలా గణేష్ నవరాత్రి ఉత్సవాలు**



**హుజూర్‌నగర్,సెప్టెంబర్19, (మనంన్యూస్):** జై.. బోలో... గణేష్ మహారాజ్‌కీ ..... అంటూ భక్తులు వినాయక చవితి ఉత్సవాలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలు పట్టణంలోని అన్ని వార్డులలో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి ఆయా ఉత్సవ క మిటీ నిర్వాహకులు ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వినాయకుని విగ్రహాలను పట్టణంలో మేళతాళాలతో, డ ప్పుల నత్యాలతో ఊరేగింపుగా మండపాల వద్దకు తీసుకవెళ్లి అక్కడ ప్రతిష్ఠించి సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద పూజారులు వినాయకుని యొక్క చరిత్రను భక్తులకు తెలియపరచి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు మండపాల వద్ద భక్తులకు తీర్థప్రసాద వినియోగాలు,అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కోతి సంపత్‌రెడ్డి, దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, జక్కుల వీరయ్య, గుంజా భవాని, అట్లూరి మంజూల హరిబాబు, దొంతగాని పద్మాశ్రీనివాస్, కుంట ఉపేంద్రసైదులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడీని జయప్రదం చేయండి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 19, మనం న్యూస్ :** తొమ్మిది రోజులుగా ఆంగన్‌వ్వాడి టీచర్స్‌లు, ఆయాల సమ్మె కోనసాగుతున్న ప్రభుత్వం పట్టించుకొవడం లేదని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యలయం ముందు నిర్వహించిన సమ్మెలో పాల్గోని అయన మాట్లాడారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బుధవారం జరగబోయే కలెక్టర్ ముట్టడికి ప్రతి సెంటర్ నుండి అంగన్వాడీ ఆయాలు, టీచర్స్ పాల్గోని కలెక్టరేట్ ముట్టడీని విజయవంతం చేయాలని కోరారు. అంగన్‌వ్వాడి సెంటర్‌లను ముత పెట్టడడంతో బాలింతలు, పసిపిల్లలు, గర్భిణిలకు చేయుత లేక అనేక ఇబ్బందులు పడుతునారన్నారు.అంగన్‌వ్వాడిలపై అధికారుల వేదింపులు అరికట్టాలని కోరారు. పట్టించుకొవాల్సిన పాలకులు పట్టించుకొకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తునారన్నారు.అంగన్‌వ్వాడీల సమస్యలు పరిష్కరమయ్యేంత వరకు రజీలేని పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వెంటనే అంగన్‌వ్వాడీల నాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రాచకొండ కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు ఉప్పలపళ్ళి బాలకృష్ణ, నిరూప, సుజాత, వసంత, సరోజ, జ్యోతి, శేషమ్మ,అమృత, రాజేశ్వరి, జ్యోతి, సుజాత, విజయలక్ష్మి, అరుణ, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్17(మనం న్యూస్):** రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు బాషపంగు భాస్కర్ అన్నారు. మంగళవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీడబ్ల్యూసీ సమావేశం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తుక్కగూడలో జరిగన విజయబేరి సభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో 70-75సీట్లు గెలిచుకొని ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రెహమాన్, అనుదీప్, రాజు, రమేష్, రాజు, హమీద్, విజయ్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ సెప్టెంబర్ 19 మనం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు.మంగళవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం లో మునగాల మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 80 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని,దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కేసీఆర్ అని అన్నారు.దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు దిక్కులేని పార్టీగా మారింది.తెలంగాణ రాష్ట్రంలో 2014 సంవత్సరానికి ముందు ఆకలి చావులు ఉండేవి.నేడు కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రజల మూడు పూటలు కడుపు నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందన్నారు.నేటికీ బిజెపి పాలిత ప్రాంతాలలో ప్రజల ఆకలి చావులు కొనసాగుతున్నాయి.రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత విద్యుత్ 24 గంటలు అందిస్తున్నామన్నారు.యావత్ భారత దేశం ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం నిరీక్షిస్తుందన్నారు.నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలన్నే పకడ్బందీగా అమలవుతున్నాయంటూ కితాబిచ్చారు.దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన కేసీఆర్ పాత్ర కీలకం కానుందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్త ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు.పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 9ఏండ్ల




కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలుకావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్,మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్,సర్పంచ్ సంజీవ,మాజీ సర్పంచ్ లాక్య నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు చిర్ర సైదులు,గట్టు ఉపేందర్,కోలా ఆంజనేయులు,దేశగాని నాగమ్మ యాదగిరి,యల్లారెడ్డి,ఎంకన్న,మౌనిక,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర తిరగరాస్తున్న బీఆర్ఎస్

-కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం
-గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు
-కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం



**చింతపల్లి సెప్టెంబర్ 19(మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) (గతంలో టీఆర్ఎస్) పార్టీ పిడికెడు మందితో ప్రారంభమై చరిత్ర తిరగరాస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.మంగళవారం చింతపల్లి మండలం బొత్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్యా తండా,మనిసింగ్ తాండలలో బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలే బీఆర్ఎస్ కు నిజమైన బలమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. నిబద్ధత ఉన్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లోని జలదృశ్యంలో బీఆర్ఎస్ పార్టీని ప్రారంభించినప్పుడు అనేక మంది ఉద్యమకారులు బీఆర్ఎస్ కు అండగా నిలిచారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చిన్న మొక్కలా ప్రారంభమైన గులాబీ పార్టీ మహా వృక్షంలా మారిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ప్రమాదవశాత్తూ మృతిచెందినట్టయితే బాధిత కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేసి గులాబీ పార్టీ బాసటగా నిలుస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలెవరికైనా ఏ ఆపద వచ్చినా ఆదుకుంటున్నారని అన్నారు. 2001, ఏప్రిల్27న ఆవిర్భవించిన టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీ గడిచిన 20 ఏండ్లలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కార్యకర్తలను ఆదుకునే స్థాయికి ఎదిగిందని అన్నారు. ఎన్నిక ఏదైనా బీఆర్ఎస్ దూకుడు ప్రదర్శిస్తోందని అన్నారు. 32 జిల్లా పరిషత్ కార్యాలయాలపై గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయని అన్నారు. 130 మున్సిపాలిటీల్లో 122 కైవసం చేసుకున్నామని, 12,751 గ్రామ పంచాయతీల్లో 9500 స్థానాల్లో గెలుపొందామని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తున్నదన్నారు. త్యాగాల పునాధులపై ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, దళిత బంధు, ఆసరా పెన్షన్, ఓవర్సెస్ స్కాలర్షిప్ వంటి పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కళ్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,స్థానిక సర్పంచ్ కొర్ర దీప్ లాల్ నాయక్,యం.పి.టి.సి చందు నాయక్, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు,యస్టి సెల్ ఉపాధ్యక్షుడు కొర్ర లాలు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకుంట్ల విజయ్,బి రాములు, బిచ్యనాయక్,బాల్ సింగ్ నాయక్,దండేటికార్ ప్రసాద్, రమావత్ బీమా నాయక్, సిమర్ల కృష్ణ యాదవ్,దాసరి తిరుపతి,గంటెల ఆంజనేయులు,రమావత్ మాంత్య నాయక్,రమావత్ రాజు,కొర్ర బాసు నాయక్,గోవర్ధన్,నరేష్, మోహాన్,ముని, బిచ్యనాయక్,బాలు, నర్సింగ్, శ్రీను, గణేష్,కొర్ర రమేష్, బాలాజి నాయక్, ఆరెకంటి మురళి,సుమన్ నాయక్,యువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి






**మునుగోడు సెప్టెంబర్ 19(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రానికి చెందిన చిలకరాజు యాదయ్య గ ం డ ె పో ట ు తో వ ం గ ళ వా ర ం మరణించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ద్వారా రూ10000/రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రావిరాల కుమార స్వామి, యువజన నాయకులు అయితగోని విజయ్, పాలకూరి రాము, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నాం

### జడ్పిటిసి నారబోయిన స్వరూపరాణి రవి



**మునుగోడు, సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రానికి చెందిన జడ్పిటిసి జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి చైర్మన్ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను సమాన స్థాయిలో గౌరవించాలని పార్లమెంటు మరియు శాసనసభల్లో 33% మహిళా రిజర్వేషన్ కు ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్ ను స్వాగతిస్తున్నాము, చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే మహిళాల కు సాధికారత సాధ్యమవుతుంది, బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడి, పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు. మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు ఓబీసీ రిజర్వేషన్ బిల్లును కూడా తీసుకురావాలి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 9 వ రోజు రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన మునుగోడు నాయకులు




**మునుగొడు సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాధగోని వెంకటేశ్వర్లు 9వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునునుగోడు మండలాన్ని రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ ప్రకటించేంతవరకు రిలే నిరాహారదీక్ష కొనసాగిస్తునే ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్య ఫంక్షన్ హాల్ (సత్యం), పగిళ్ల సత్యం, బీఎస్పీ నాయకులు పందుల వెంకన్న, హరీష్, కోడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మండల కమిటీ అధ్యక్షునిగా సూరా శంకర్ ను నియమించిన జెట్టి గణేష్ ముదిరాజ్



**మునుగోడు సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** మండల కేంద్రంలో నీ కచలాపురం గ్రామంలో ముదిరాజ్ సభ్యులందరి సమ్మతితో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ అధ్యక్షునిగా సురా శంకర్ ముదిరాజ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు జెట్టి గణేష్ ముదిరాజ్, మండల కార్యదర్శిగా పండుగ అశోక్, ప్రధాన కార్యదర్శిగా వీరమల్ల సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ చిరంజీవి, ఉపాధ్యక్షులు నీరుడు కృష్ణా, ప్రధాన కార్యదర్శి జెట్టి నరసింహా, కార్యవర్గ సభ్యులుగా పండుగ మహేష్, పండుగ బాలకృష్ణ, లింగంపల్లి సైదులు, ఆకిటి మచ్చేందర్, జెట్టి మహేష్, పండుగ సాలయ, తదితరులు, పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

- 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనుకరించని ప్రభుత్వం
- నల్గొండ జిల్లాలో 1163 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు
- మీరు పనిచేసే చోట మౌలిక సదుపాయాలు కరువు
- సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు శాతీవితంగా పోరాటం చేస్తాం



**నల్గొండ, సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) :** విద్యాశాఖలో భాగంగా ఉన్న సమగ్ర శిక్షా పథకంలో గత పదిహేను సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలో 1163 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు.వీరు నియామకం అయిన నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరిని చిన్నచూపు చూస్తున్నది. 'పంజాబ్ రాష్ట్రం-జగ్జీత్ సింగ్'కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన 'సమాన పనికి -సమాన వేతనం' తీర్పు ప్రకారం బేసిక్ పేస్కేళ్లను అమలు చేయకుండా కాంట్రాక్టు ఉద్యోగులకు తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నది.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విద్యార్హతలు ఉన్న కనీస వేతనాలు చెల్లించడం లేదని వాపోతున్నారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు అమలవుతున్నది. ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఆయా ప్రభుత్వాలు పేస్కేలు అమలు చేస్తూ వేతనాలు ఇస్తున్నాయి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో తక్కువ వేతనాలిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలకు ముందు కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని, మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయి.

**నల్గొండ జిల్లా వ్యాప్తంగా 1163 మంది ఉద్యోగులు..**

సమగ్ర శిక్షా నల్గొండ జిల్లాలో 2023 గణాంకాల ప్రకారం జిల్లా కార్యాలయాలలో 19 మంది,మండల మానవ వనరుల కేంద్రాలు(ఎంఆర్సీ)లలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు 31 మంది ,డాటా ఎంట్రీ ఆపరేటర్లు 31 మంది,మెసెంజర్లు 32 మంది ,భవిత సెంటర్లలో ఐఈఆర్పిలు 50, కేర్ గివర్లు 28 మంది ,స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు 112 మంది మరియు పాఠశాల స్థాయిల్లో పార్ట్ టైం ఇన్స్ ట్రక్టర్లు 158 మంది పనిచేస్తునారు.కస్తూర్బా బాలిక విద్యాలయాల్లో బోధన ఉద్యోగులు 250 మంది,బోధనేతర సిబ్బంది 338 మంది,అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లలో 12 మంది బోధన,బోధనేతర ఉద్యోగులు మరియు కేజీబీవీ టైప్ -4(మోడల్ స్కూల్)హాస్టళ్లలో 102 మంది పనిచేస్తున్నారు.

**మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు......**

ఉద్యోగ బాధ్యతల రీత్యా వీరు పాఠశాలలకు ,కార్యాలయాలకు వెళు తున్నప్పుడు అనేక మందికి రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దమ్మపేట మండలానికి చెందిన సోడెం మల్లికార్జున్,ఖమ్మం జిల్లా తిరుమలయాపాలెం మండలంకు చెందిన గోవర్ధనచారి చనిపోగా, పదుల సంఖ్యలో కరోనా సోకి మరణించారు అనేక మంది దవఖానాలో చేరి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి లక్షల్లో అప్పుల పాలయ్యారు. అనేక మంది ఇతర అనారోగ్య కారణాలతో మరణించారు. ప్రభుత్వం నేటి వరకు కూడా ఏ ఒక్క కాంట్రాక్టు ఉద్యోగిని కూడా ఆదుకోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో చనిపోయిన ఒప్పంద ఉద్యోగులకు సాధారణ మరణమైతే రూ. రెండు లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. ఐదు లక్షలు, అంత్యక్రియల ఖర్చులు చెల్లిస్తున్నారు. మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు వంటి అనేక సదుపాయాలు కల్పిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షాలో భాగమైన కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తున్నారు కాని అదే సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు అమలు చేయటం లేదు. తెలంగాణ రాష్ట్రంలో టీఏ, డీఏలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ,గ్రూప్ ఇన్సూరెన్స్, నగదు రహిత వైద్య సదుపాయానికి అవకాశం కల్పించాలని, చనిపోయినవారి కుటుంబాలను ఆదుకోవాలని, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కాంట్రాక్టు ఉద్యోగులందరూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. అయినప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడంతో వారి రోదనలు అరణ్య రోదనలుగానే మిగిలాయి.

**పక్క రాష్ట్రంలో జీతాలు పెరిగినయి**

2018-19 సంవత్సరం నుండే ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. గతంలో ఉన్నత విద్యా శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న డిగ్రీ, పాలిటెక్నిక్, జూనియర్, వొకేషనల్ కాలేజీ లెక్చరర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టైం స్కేల్ వేతనాలు ఇచ్చింది,ఇప్పుడు జీఓ నెంబర్ 16 ప్రకారం వారి ఉద్యోగాల క్రమబద్ధీకరణను తెలంగాణ ప్రభుత్వం చేసింది. ఉన్నత విద్యలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులపై తల్లి ప్రేమను కురిపిస్తున్న ప్రభుత్వం విద్యాశాఖలో భాగమైన సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమం టైం స్కేల్ ను అమలు చేయకుండా సవతి తల్లి ప్రేమను కురిపిస్తున్నది.కావున సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వేతనాలు అమలు చేసి,ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని పన్నెండు ఏండ్లుగా కోరుతున్నారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు ప్రభుత్వ నియామకాలలో ప్రభుత్వం వెయిటేజీ ఇచ్చింది. ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలకు కూడా వెయిటేజీ ఇచ్చింది కాని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ నియామకాలకు సరిపోయే అన్ని విద్యార్హతలు ఉన్నా వెయిటేజీ ఇవ్వకపోవడంతో ఏండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నది.కనీసం మహిళ సిఆర్పీలకు సమగ్ర శిక్షా ప్రాజెక్టులో భాగమైన కేజీబీవీ నోటిఫికేషన్ లో వెయిటేజీ ఇవ్వకపోవడంతో ఆందోళన చెందుతున్నారు .తెలంగాణ రాష్ట్ర సర్వీస్ కమిషన్ ప్రభుత్వ ఏఎన్ఎం నియామకాల్లో వెయిటేజీ ఇచ్చినప్పటికీ కేజీబీవీలలో పన్నెండు ఏండ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు సర్వీస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో వారు వెయిటేజీ లభించక ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం కోల్పోయారు.ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని కూడ విద్యాశాఖ అధికారులు దక్కకుండా చేశారు.

**- కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరణ చేయాలి**



**సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాస్ సంతోష్ కుమార్**

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసేంత వరకు ప్రభుత్వ నియమకాలలో వెయిటేజీ ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని కోరుతున్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కార గ్రహీత సర్పంచ్ నగేష్ కు సన్మానం

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** ఇటీవల కేంద్ర కమిటీ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 సర్వేలో ఉత్తమ గ్రామ పంచాయతీ ప్రశంస పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ను వార్డ్ మెంబర్లు మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి సహకరించిన వార్డ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మునుముందు కూడా మీ సహకారం ఇలానే ఉండాలి అని, ఇప్పటి వరకు గ్రామంలో 90 శాతం పనులు(సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ)పూర్తయ్యాయని, పెండింగ్ లో ఉన్న పనులు ఈ నెలలో పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నాను అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, సెక్రెటరీ తుమ్మల ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్, కో ఆప్షన్ సభ్యులు యాస లక్ష్మారెడ్డి, వార్డ్ మెంబర్లు కోరే మల్లేష్, పంజాల పద్మ నర్సయ్య, యాస విజయ వెంకట్ రెడ్డి, లోడి శ్రీను, లోడి నాగమ్మ, ఎలిమినేటి మురళీ, ఉగ్గె మహాలక్ష్మి




నరేశ్, వేముల లావణ్య బిల్ కలెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు. నర్సింహారావు, బొబ్బలి అంజిరెడ్డి,

# ఘనంగా గణనాధునికి పూజలు

**- పద్మావతి ఆసుపత్రిలో చైర్మన్ ప్రత్యేక పూజలు**



**చింతపల్లి, సెప్టెంబరు 19 (మనం న్యూస్):** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) పద్మావతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చైర్మన్ రాజ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు నిర్వహించేందుకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స నిర్వహించడానికి వైద్యులు అందుబాటులో ఉండడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**పెద్ద అడిశర్లపల్లి:సెప్టెంబరు 19(మనంన్యూస్):** ఈ నెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని బిజెపి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని జిల్లా మండల కేంద్రాలలో దీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది.పీఏపల్లి మండలంలో స్థానిక బొడ్రాయి సెంటర్ లో ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ సహదేవుడు మాదిగ ఆధ్వర్యంలో దీక్ష కార్యక్రమంచేపట్టడం జరిగింది సహదేవుడు మాట్లాడుతూ 29 ఏళ్లుగా వర్గీకరణకు మద్దతు తెలిపే రాజకీయ పార్టీలు ప్రధానమంత్రి లేఖలు రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ,%మీూా% దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి మారుపాక గోపాల్ మాదిగ,%మీూఖీ%దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ అంకూరి నాగరాజు మాదిగ,%వీ=ూా% పి.ఏ.పల్లి మండల ఇంచార్జ్ పేర్ల కొండలు మాదిగ,%వీ=ూా% దేవరకొండ మండలం ఇన్చార్జ్ మారేపల్లి యాదగిరి మాదిగ,పేర్ల సైదయ్య,మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కలకొండ లింగయ్య మాదిగ,బుర్రి రామలింగం మాదిగ,పోతం నరేందర్ మాదిగ,బీసీసంఘం మండల అధ్యక్షులు పల్లె సత్యనారాయణ,ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటయ్య,ఎంఆర్పిఎస్ దీక్షలో పాల్గొని మద్దతు ప్రకటించారు.

# నిమజ్జన విగ్రహాలకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 19 మనం న్యూస్) ::**నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని వినాయక నిమజ్జనం బుధవారం నుండి జరగనుండటంతో నాగార్జునసాగర్ కొత్త వంతెన వద్ద నిమజ్జన ఏర్పాట్లను మిర్యాలగూడ ఆర్ డి ఓ చెన్నయ్య, డిఎస్పి వెంకటగిరి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు ఆ తర్వాత విగ్రహా నిమజ్జన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలోనే నిమజ్జనాలు జరుగుతుండటం, నిమజ్జనానికి సరిపడా నీరు కూడా పుష్కలంగా ఉండటం ఆనందించదగ్గ విషయమని ఆర్డిఓ అన్నారు. మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయం చేసుకుంటూ విగ్రహాల నిమజ్జనోత్సవ కార్యక్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా నిమజ్జనంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని డిఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట పెద్దవూర తాసిల్దార్ సరోజ పావని, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, ఎస్ఐ సంపత్ గౌడ్, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

# నాంపల్లి మండల సంపూర్ణ బంద్ విజయవంతం






**నాంపల్లి,సెప్టెంబర్ 19 (మనం ప్రతినిధి) :** నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్షాలు, నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు మంగళవారం నాంపల్లి మండల సంపూర్ణ బంద్ విజయవంతంగా కొనసాగుతుంది. ఈరోజు ఎట్టి పరిస్థితుల్లో ఎలాంటి షాపులు తెరవద్దు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం నుండి సరైన స్పందన రాకుంటే తదుపరి కార్యాచరణలో చర్చించి రేపు కూడా సంపూర్ణ బంద్ కొనసాగే అవకాశం ఉంది. ఈరోజు సంపూర్ణ బంద్ కు సహకరించిన వ్యాపారస్తులందరికీ, విద్యావంతులకు, ఉద్యోగులకు, విద్యాశాఖకు, వివిధ శాఖల అధికారులకు, వాణిజ్య బ్యాంకులకు, హోటల్ యజమానులకు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ప్రజల సంపూర్ణ సహకారం వల్లనే ఈరోజు జరుగుతున్న సంపూర్ణ బంధు విజయవంతం అవుతుంది. కొంతమంది వ్యాపారులు, ప్రజలు, రైతాంగం, రెవిన్యూ డివిజన్ సాధన కోసం చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేయాలని , సబ్బండ వర్గాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం నుండి హామీ వచ్చేవరకు రెవిన్యూ డివిజన్ సాధన ఉద్యమం ముందు ముందు ఉధృతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. పూర్వపు తాలూకా కేంద్రమైన నాంపల్లి తో పాటు మర్రిగూడెం, గుర్రంపోడు, చింతపల్లి మండలాలతో కలిపి నాంపల్లి రెవిన్యూ డివిజన్ గా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. మండలంలోని మెజార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మండలంలోని ప్రధానమైన ప్రజా ప్రతినిధులు సైతం ఫోన్ల మద్దతు తెలియజేస్తున్నారు. ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు సాగించమని కోరుతున్నారు. ఉద్యమానికి అవసరమైన ఆర్థిక వనరులను కూడా సమకూరుస్తామని అంటున్నారు. మండలానికి సంబంధించిన ఇద్దరు పెద్ద ప్రజాప్రతినిధులు కూడా సంపూర్ణ మద్దతు తెలియజేశారు. రాజనామాలకు సిద్ధమంటున్నారు. కలెక్టర్కు వినతి పత్రాలు సమర్పించడానికి సిద్ధం అవుతున్నారు.

# సమస్యలు వెంటనే పరిష్కరించాలి రంగన్న

**– మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న**



**దామరచర్ల సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ) :** ఈరోజు దామరచర్ల మండల కేంద్రంలో ఆశా వర్కర్ల మండల నాయకురాలు ఎస్ జయమ్మ గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు రంగన్న పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని, కోవిడ్ 19 సమయంలో ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ సమయంలో చనిపోయిన ఆశా వర్కర్లకు మరియు ఇప్పటి వరకు పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఇన్సూరెన్స్ చేయకపోవడం చాలా బాధాకరమైన అన్నారు అదే రకంగా గత కొన్ని నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గిరి గత కొన్ని సంవత్సరాల తరబడి పని చేస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం అదేవిధంగా వీరికి రావాల్సిన కనీస అల్ వెన్స్ ఇవ్వకపోవడం పై సమస్యలన్నీ పరిష్కారం కొరకు ఈ సెప్టెంబర్ 25నజరిగే సమ్మెకు ఆశా వర్కర్లు ఐక్యంగా ఉండి సమ్మెలో పాల్గొన్న విజయవంతం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్ రెడ్డి గారు ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వాళ్లు కోరే వాళ్ళ డిమాండ్స్ గొంతెమ్మ కోరికలు కావాలి న్యాయబద్ధమైన కోరికలను వెంటనే ప్రభుత్వం స్పందించి సమ్మెకు పోకముందే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్ నాయక్ గారు వాళ్ళ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు గిరిజన సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. మరియు మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు లక్ష్మీనారాయణ గారు పాల్గొనడం జరిగింది మరియు జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మహేశ్వరి గారు సిఐటియు ఆశ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఎస్. జయమ్మ, డి. ఇందిరా అదేవిధంగా కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు అందరూ ఐక్యంగా ఉండి సెప్టెంబరు 25న జరిగే సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు మరియు అవాజ్ కమిటీ జిల్లా నాయకులు కూడా పాల్గొనడం జరిగింది పద్మ, శారద, కవిత, శ్రీదేవి, అడవిదేవులపల్లి నుంచి ఆశా వర్కర్ల అధ్యక్ష కార్యదర్శులు కవిత, కళావతి పాల్గొన్నారు.

## పుణ్య క్షేత్రంలో ప్రత్యేక పూజలు జరిపించిన తహసీల్దార్ గారు సబ్ ఇన్స్పెక్టర్



**దామరచర్ల సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ) :** లిఈరోజు వాడపల్లిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ మీనాక్షి ఆగస్తీస్వర స్వామి శివాలయం మరియు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ను దర్శించుకుని ప్రత్యేక పూజల నిర్వహించిన దామరచర్ల తహశీల్దార్ (%వీ=ూ%) జహర్ హల్ నాయక్ గారు, వాడపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు (%ూ×%) మామిడి రవికుమార్ సార్ గారు, ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ %ఱ%.సతీష్ గారు, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు నాయక్ గారు పాల్గొన్నారు.

## రుణమాఫీ చెక్కులను అందజేసిన డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి.



**మునుగోడు సెప్టెంబర్ 19(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణమాఫీ ఆయన సందర్భంగా మంగళవారం రోజున డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి రైతులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియలో భాగముగా మునుగోడు సింగిల్ విండో నందు 698 మందికి మాఫీ నిమిత్తం 256.00 లక్షల రూపాయలు పంపగా371 మంది రైతుల అప్పు ఖాతాలకు143.00 లక్షలు జమ చేసి దాదాపు 20 లక్షల రూపాయలు తిరిగి పంట రుణములు పంపిణీ చేయడం జరిగినది మరియు మాఫీ పథకంలో ఉండి పూర్తిగా అప్పులు చెల్లించిన వారికి దాదాపు 25 మందికి ఆరు లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో చీకటిమామిడి సర్పంచ్ తాటికొండ సైదులు, మాలిగా యాదయ్య, సహకార సంగం సిబ్బంది పి సుఖేందర్, పురుషోత్తం, లింగస్వామి, స్వామి, రుణమాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విపరీతమైన రోడ్డు దుమ్ముతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**చండూర్ - సెప్టెంబర్ 19( మనం న్యూస్ ) :** మున్సిపల్ మండల కేంద్రంలో చేపట్టిన రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా అంతర్గత డ్రైనేజీ నిర్మాణం కోసం త్రవ్విన మట్టిని రోడ్డుకి ఇరువైపులా పోయడం వలన వచ్చి పోయే వాహనాలతో విపరీతమైన దుమ్ము వస్తూ ఉండడం వలన ప్రజల రాకపోకలకు, వ్యాపారస్తులకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతున్న గుత్తేదారులు, అధికారులు, చోద్యం చూస్తూ ఉన్నారని, వెంటనే రోడ్డును శుభ్రం చేసి దుమ్ము లేవకుండా నిత్యం నీళ్లు చల్లాలని చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ డిమాండ్ చేశారు.

## వృద్ధురాలిని ఆదరించిన మానవత్వం

**– చొరవ తీసుకున్న అన్నపూర్ణ సేవా సమితి**



**నల్గొండ– సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ) :** నల్గొండ చర్లపల్లి బైపాస్ వద్ద రెండు రోజులుగా మాధర్ బీ అనే మహిళ నిస్సహస్థితిలో పడి ఉండడం చూసి స్థానిక అశోక్ గౌడ్ గారు అన్నపూర్ణ సేవా సంస్థ వారికి సమాచారం అందించారు, వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించి వయో వృద్ధుల శాఖ వారికి తెలియజేసిన వెంటనే వయోవృద్ధుల శాఖ వాహనం ద్వారా ఆ వృద్ధురాలిని చేరదీసి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించి సఖి సెంటర్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వయవృద్ధుల శాఖ అధికారి నాగిరెడ్డి గారు మాట్లాడుతూ ఆ వృద్ధురాలు పేరు మాధర్ బీ భర్త జమాల్( చనిపోయాడు ) ఊరు – అనంతగిరి ,కోదాడ కొడుకు పేరు – సైదా హుస్సేన్ ,కోడలు సన, అని వారి ఇంటికి చేర్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పారా లీగల్ వాలంటరీ భీమనపల్లి శ్రీకాంత్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## పోప ఆధ్వర్యంలో మట్టి గణనాథుల పంపిణీ




**చండూరు– సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ) :**పోప ఆధ్వర్యంలో గాంధీజీ విద్యాసంస్థల సహకారంతో మట్టి గణనాథులను శ్రీ మార్కండేయ దేవాలయం వద్ద ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మట్టి గణనాథుల పంపిణీ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల అధినేత కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, చిలుకూరి శ్రీనివాసులు, పాల్గొన్నారు. వినాయక చవితి పండుగను చండూరు పట్టణ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోడి శ్రీనివాసులు కోరారు.

## జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్య శాల మట్టి వినాయక విగ్రహాల పంపిణి

### – మట్టి వినాయకులనే పూజించాలి పర్యావరణన్ని కాపాడాలి –డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**నల్గొండ– సెప్టెంబర్ 19( మనం న్యూస్ ) :** వినాయక చవితి పండుగకు మట్టి వినాయకులనే పూజించాలని డిఎస్పీ నర్సింహారెడ్డి అన్నారు. జగిని టెక్స్ టైల్స్,జగిని దంత వైద్య శాల ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాద్ రోడ్ లో ఏర్పాటుచేసిన శిబిరంలో మట్టి వినాయకులను డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సి ఐ నాగ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుల వలన పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు జగిని టెక్స్ టైల్స్ అధినేత జగిని వెంకన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జగిని టెక్స్ టైల్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు అదే విధంగా ఈ పండుగ కూడా వినాయకులను పంపిణీ చేస్తున్నామన్నారు మట్టి వినాయకులనే పూజించాలని కోరారు అలాగే తమ సంస్థ తరఫున అనేక సేవా కా ర్య క్ర మా లు చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నాగ దుర్గా ప్రసాద్, నిఖిల్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## తుది ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి

**భువనగిరి, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** తుది ఓటరు జాబితా పారదర్శకంగా, పక్కాగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ నిర్మల సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్ఓ. లతో ఆమె మండలాల వారీగా ఫారం 6,7,8 దరఖాస్తులపై సమీక్షించారు. తుది ఓటరు జాబితా ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా, పారదర్శకంగా, పక్కాగా రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రతివారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారికి ఫామ్ 6,7,8 మార్పులు, చేర్పులు, తొలగింపు సంబంధించిన దరఖాస్తు వివరాలను అందించడం జరుగుతున్నదని, మీ దృష్టికి ఏమైనా సమస్యలు వస్తే తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచిస్తూ అందరి సహకారంతో తుది ఓటరు జాబితా రూపొందుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో గ్రామస్థాయి నుండి వివిధ స్థాయిలలో ఉండే ప్రముఖుల పేర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, ఫారం 6,7, 8 సంబంధించిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా వారం రోజులలోపు పరిష్కరించి ఆన్లైన్ పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కరరావు



వివరిస్తూ గత సెప్టెంబర్ 26, 27, ఈనెల 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, జిల్లాలోని 421 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ట్రాక్టర్ల ద్వారా ఓటరు నమోదుపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వివరాలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా భాగంగా ఓటు నమోదు, ఓటరు చైతన్యంపై విద్యా సంస్థలలో స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే కార్యక్రమాలు చేపట్టినట్లు, మహిళా సమాఖ్య సంఘాల సమావేశాలలో కూడా ఓటరు నమోదు కార్యక్రమాలపై అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ప్రోత్సక్ ప్రమోద్ కుమార్, కూర వెంకటేశం, ఈరపాక నరసింహ, సిపిఎం నుండి బట్టుపల్లి అనురాధ, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కిరణ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, తహసీల్దారులు, డిప్యూటీ తాసిల్దారు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మాట్లాడే మాటలన్నీ అబద్ధాలే

- కెసిఆర్ వల్లనే తెలంగాణ సాధ్యమైనది
- విలేకరుల సమావేశంలో
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ– సెప్టెంబర్ 9 (మనం ప్రతినిధి) :** ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడే మాటలు అన్నీ అబద్ధాలే అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్ సాక్షిగా నిన్న ప్రధాన మంత్రి మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ తెలంగాణ పై విషం కక్కారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రక్తం ఏరులై పారిందని మాట్లాడిన ప్రధాన మంత్రి ఎక్కడ రక్తం పారిందో చూపించాలన్నారు చూపించాలి అని అన్నారు. గుజరాత్ లో రక్తపుటేరులు పారిన సంఘటనలు ఇంకా మోడీ మరువనట్లు ఉంది.. అవే ఇప్పటికి మాట్లాడు తున్నారని అన్నారు.వాజపేయి హయాంలో ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అని ప్రకటించి , జార?ండ్, చత్తీస్ ఘడ్ , ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసి ఆనాడు ఎందుకు తెలంగాణ ను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించలేదు అని ప్రశ్నించారు. బీజేపీ చేసిన అన్యాయాలు అక్రమాలు అన్ని ఇన్ని కావు. ఆంధ్ర పాలకుల ఒత్తిళ్లకు లొంగి తెలంగాణ ఇవ్వలేదు.కేసీఆర్ గారి అలుపెరుగని పోరాట ఫలితంగానే కేంద్రం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది .ప్రజల ఒత్తిడి మేరకు తెలంగాణ ఏర్పాటు అయిందని అన్నారు.మోడీ మనసు నిండా విషం ఉంది.మోడీ మాట్లాడే దాంట్లో అర్థం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్య పెట్టేలా హామీలు ఇస్తున్నది.ఆ పార్టీ అనౌన్స్ చేసిన 6 గ్యారంటీ హామీలు ఉత్తివే. ఆచరణకు సాధ్యం కాని హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుంది. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు అమలు చేయడం లేదు. ఏది చేయాలన్నా ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వల్లనే సాధ్యం అవుతుంది.అది తెలంగాణ ప్రజలకు తెలుసు.కాంగ్రెస్ చెప్పేవి అన్ని బోగస్. కాంగ్రెస్ హామీలు ఆచరణలో సాధ్యం కాదు అన్నారు.కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు కాంగ్రెస్ కు విజన్ లేదు.కేవలం అధికారం దాహమె



ఉందన్నారు.తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే పారిపోయిన వ్యక్తి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. యెండల లక్ష్మీనారాయణ రాజీనామా చేస్తే కిషన్ రెడ్డి రాజీనామా చేయకుండా పారిపోయాడ నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం బీజేపీ పని.బీజేపీ పతనం ప్రారంభం అయింది. అందుకే మళ్ళీ మహిళ రిజర్వేషన్ బిల్లు అంటూ బీజేపీ హడావుడి చేస్తుంది అని అన్నారు.కుంభకోణలకు కేరాఫ్ అడ్రెస్ కాంగ్రెస్ పార్టీ. బోఫోర్స్ కుంభకోణంతో కాంగ్రెస్ పతనం అయింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వాకింగ్ కు వెళ్లిన దంపతులు మృతి

### –పానగల్లులో విషాద ఛాయలు



**నల్గొండ – సెప్టెంబర్ 19 ( మనం న్యూస్ ) :** నల్లగొండ జిల్లా. కేంద్రంలో ఘోర ప్రమాదం జరిగి ఇద్దరు దంపతులు మృతి చెందిన సంఘటన మంగళవారం పానగల్ ఉదయ సముద్రం. ప్రాజెక్టు దిగువన తెల్లవారుజామున చందనపల్లి రోడ్డులో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే నల్గొండ పట్టణంలోని పానగల్లు కు చెందిన ఓర్సు విష్ణు (34), ఓర్సు స్వప్న (29) దంపతులు ఇద్దరు ప్రతిరోజు లాగానే మంగళవారం తెల్లవారుజామున ఉదయ సముద్రం దిగువన చందన పల్లి రోడ్డు వైపు వాకింగ్ వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు విష్ణు నాగార్జున డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్ పనిచేస్తున్నారు. మృతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న టూ టౌన్ ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాకింగ్ వెళ్లిన దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పానగల్లులో విషాద ఛాయలు అమలుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు.

### మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విష్ణు దంపతుల కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. మృతి దేహాలను సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఇద్దరు పిల్లల పేరు మీద రెండు లక్షల రూపాయల పిక్స్ డ్ చేస్తానని అన్నారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి కౌన్సిలర్ ఆలకుంట మోహన్ బాబు, బి.ఆర్.ఎస్ పట్టణ కార్యదర్శి సంధినేని జనార్ధన్, సూర రమేష్ తదితరులున్నారు.

## నేడే సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం సమావేశం

- జిల్లా అధ్యక్షులు గా పరిటాల రవి బాధ్యతల స్వీకరణ
- హాజరు కానున్న రాష్ట్ర కార్యవర్గం
- రామన్నపేటలో జరిగే సమావేశానికి తరలి రావాలి
- గౌడ బాంధవులకు పరిటాల పిలుపు



**భువనగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 19(మనం న్యూస్):** నేడు సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం సమావేశం జరగనున్నట్లు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా పరిటాల పదవి బాధ్యతలు సికరించనున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రామన్నపేట లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి వివిధ మండలాల నుంచి గౌడ బాంధవులు తరలి రావాలని పరిటాల పిలుపునిచ్చారు. రామన్నపేట లోని పరిటాల ఎస్టేట్ వేదికగా, పరిటాల రవి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విరగోని పెంటయ్య గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గనగాని(కలర్) సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగొని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరుషరాం గౌడ్, బుర్ర పరుశరాం గౌడ్, మంద వెంకన్న గౌడ్, వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తో పాటు వివిధ జిల్లాల కమిటీ సభ్యులు, వివిధ మండలాల కమిటీల సభ్యులు హాజరు కానున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు శివకుమార్ గౌడ్, విరమల్ల పరుశరాం గౌడ్, శ్రీను, కల్లూరు మహేష్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, బాలగొని బాల నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 300 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనులు..!

**- గిరిజనుల ఆర్థికాభివృద్దే లక్ష్యం..!**
**- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 19 మనం న్యూస్) :** మిర్యాలగూడ ఎమ్మెల్యే కృషితో కృష్ణ పట్టే ప్రాంతంలో బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతుల గండిబిచిట్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు రూ. 300 కోట్లను శాంక్షన్ చేసిందని పనులు శర వేగంగా జరుగుతున్నాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ అడవిదేవుల పల్లి మండల కేంద్రంలో ట్రైకార్ నిధుల నుంచి 74 మంది గిరిజనులకు శాంక్షనైన రూ. 91.25 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తో కలిసి పంపిణీ చేశారు. అదే విధంగా జెడ్పీ హై స్కూల్లో రూ. 5 లక్షలతో నిర్మించిన స్కూల్ ఆర్చ్, పూర్తయిన ప్రహారీ నిర్మాణాలను ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం 70 మంది రైతులకు దశాబ్దాలుగా పెండింగ్ లో అసైన్డ్, మహాసుర భూములకు సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం నుంచి జారీచేయబడిన పట్టా పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే తో కలిసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ కుర్రా సేవ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల చిన్న రామయ్య, సర్పంచ్ కొత్తా మర్రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్రా శ్రీను నాయక్, ఎంపీటీసీ లు లు కుర్ర కాంతి కృష్ణ కాంత్, పేర్ల లింగయ్య, మండల రైతు బంధు అధ్యక్షులు సూర్యా నాయక్, కో-ఆప్షన్ మెంబర్ బాబు జాని, యువజన విభాగం అధ్యక్షులు అశోక్ నాయక్ ఉన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**వేములపల్లి సెప్టెంబర్ 19( మనం న్యూస్):** వినాయక చవితి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వాడవాడల గణనాధులను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచి పెట్టారు. మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యూత్, రాధాకృష్ణ యూత్, చత్రపతి శివాజీ, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి వినాయక చవితి వేడుకలను ఘనంగాజరుపుకున్నారు. రాత్రి స్తోత్రములు వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రసాదాలు పెట్టారు. ఫోటా పోటీగా విగ్రహాలు ఏర్పాటు చేసి ఎవరికి వారు జై గణేష, జై గణేష, గణేష్ మహరాజ్ కి జై అంటూ



నినాదాలు చేస్తూ యువకుల కేరింతల తో పండుగ వాతావరణం నెలకొంది.

## నాలుగో వార్డులో వినాయక విగ్రహం ఏర్పాటు



**తిరుమలగిరి, సెప్టెంబర్19(మనం న్యూస్)ః** తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డులో ప్రముఖ వ్యాపార వేత్త ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని సోమవారం ఏర్పాటు చశారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ఉద్యోగులు ఓటర్ అవగాహన ర్యాలీ



**సూర్యాపేట, సెప్టెంబర్19(మనం న్యూస్)ః** ఓటర్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీసీ సీహెచ్ ప్రియాంక , జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్‌రెడ్డి సంయుక్తంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ముందుగా ఓటర్ అవగాహన ర్యాలీ వాహన బ్యానర్‌పై నేను తప్పక ఓటు వేస్తాను అని సంతకాల సేకరణ చేశారు. దీనిలో ముందుగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంతకం చేశారు. ఆనంతరం అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్‌రెడ్డి, సీపీవో వెంకటేశ్వర్లు, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి డీఎఫ్ఓ సతీష్‌కుమార్, అగ్రికల్చరల్ ఆఫీసర్ రామారావునాయక్, హార్టీకల్చర్ ఆఫీసర్ శ్రీధర్, అధికారులు సంతకాలు చేశారు. ఆనంతరం కలెక్టరేట్ నుండి ర్యాలీ ప్లేకార్డ్స్ పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ మొదలు కాగా కొత్త కలెక్టరేట్ మీదుగా ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి కొత్త బస్టాండ్ మీదుగా శంకర్ విలాస్ ద్వారా జూనియర్ కళాశాల ముందు నుండి మెడికల్ కాలేజీ వరకు మోటర్ బైక్, ఫోర్ వీలర్స్ ర్యాలీ సాగింది. ఆనంతరం మెడికల్ కాలేజీ వద్ద స్వీప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ర్యాలీ ఉద్దేశించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు మ ఓటును నమోదు చేసుకోవాలని అలాగే జరగబోవు ఎన్నికలలో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోఆలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డి, సూర్యాపేట ఆర్డీవో వీరబ్రహ్మాచారి, తహసిల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, చివ్వెంట తహసిల్దార్ ఎ. రంగారావు, ఇండస్ట్రీయల్ అధికారులు తిరుపతయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**వలిగొండ, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఛలో హైదరాబాద్ సెప్టెంబర్ 22వ తేదీన ఇందిరాపార్కు వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య గౌడ్, గాజుల ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, బీసీ కుల వృత్తిదారులకు ఇచ్చిన జీవో నెంబర్ 5 ప్రకారం గీత వృత్తి చేస్తున్న వారందరికీ లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని, అదేవిధంగా ఎక్స్ గ్రేషియా కొనసాగిస్తూనే గీతన్న భీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం గౌడ్, కార్యదర్శి పలుసం స్వామి గౌడ్, శంకరయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ గౌడ్, పబ్బు స్వామి గౌడ్, కొండూరు అంజయ్య గౌడ్, మద్దెల మారయ్య గౌడ్, బత్తిని నరసింహ గౌడ్, పురుషోత్తం గౌడ్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం లో వెల్ బేబీ షో కార్యక్రమం




**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్ ):** మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం లో భాగముగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం నాడు వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పుట్టినప్పటినుండి శిశువులు ప్రతినెల బరువు పెరగు తారని వయసుకు తగిన బరువు ఎత్తు పెరుగుతారు కాబట్టి అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్ పిల్లల యొక్క ఎత్తును బరువును తీసి గ్రోత్ కార్డులో పిల్లల యొక్క స్టేటస్ ను వ్రాసి మీకు వివరిస్తారని అన్నారు. కావున పిల్లల యొక్క బరువుతో పాటు ప్రతి నెల వేయించవలిసిన టీకాలు కూడా పిల్లలకు వెపిస్తే అప్పుడే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమం లో తల్లులు, అంగన్వాడీ టీచర్ యం.రమాదేవి, అయా మట్టమ్మ మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్ తో వినాయకుడికి అలంకరణ

**- శనిదోశ నివారణ ఆరోగ్య గణపతిగా నామకరణం**



**చిట్యాల, సెప్టెంబర్బ్ 19(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహానికి ఆలయ పురోహితుడు కృష్ణమాచార్యులు ప్రత్యేకంగా డ్రై ఫ్రూట్స్ తో అలంకరణ వేసి పూజ లు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులు డ్రై ఫ్రూట్స్ తో వినాయకుడిని అలంకరించడంతో భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ శని దోష నివారణ ఆరోగ్య గణపతి గా భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు అందరికీ అయుఆరోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.